# ఎలక్షన్లొచ్చాయి గూడు కూలింది

చదరం జగన్మోహనరావు

(గుండెలోనే గూడు కట్టుకున్నాడో బక్క ప్రాణి. మధ్యంతర ఎలక్షన్లొచ్చి గూడూ కూలింది. గుండె ఆగింది..... ఇది నేటి పరిస్థితి....)

"మళ్లీ ఎలక్షన్లు రెడీ! మహా తల్లి దయవల్ల మళ్లీ ఎలక్షన్లు... ఎంత డబ్బు తగలెయ్యాలో.....? మళ్లీ మనకు టిక్కెట్లొస్తాయో.... లేదో....? ఇచ్చినా గెలుస్తామో.... లేదో.....?" ఢిల్లీలో పార్లమెంటు బిల్డింగు దగ్గర నల్లతంబిల గోల

"ఒక్క ఓటుతో గవర్నమెంటు కూలిపోయింది.... ఏమిటీ రాజ్యాంగం.... మళ్లీ ఎలక్షన్లు.... కోట్ల డబ్బు వృధా... పార్లమెంటు ఎలక్షన్లతో బాటు ఎసెంబ్లీ ఎలక్షన్లు ఒకసారే పెట్టేస్తారట.... సంపాదించిన ఆస్తంతా గెలుపుకోసం తగలెయ్యడం, తర్వాత మంత్రి పదవులకు పైరవీలు చెయ్యడం...... మళ్లీ సంపాదనకు పరుగులు పెట్టడం...." ఎసెంబ్లీ భవనం ముందు ఎమ్.ఎల్.ఏల గొణుగుడు

"హరిగారూ! కార్పోరేషను మేయరు పదవి రెండు నెలల్లో అయిపోతుంది కదా! ఎమ్.ఎల్.ఏ టిక్కట్టుకు ట్రై చెయ్యండి సార్.... నాన్నగారు కూడ మంత్రి ఆయె... ఇదే మీకు మంచి అవకాశం..... మీ వెనక మేం ఉన్నాం....." మ్యునిసిపల్ కార్పోరేషను భవనం ముందు కార్పోరేటర్లు, బడా కాంట్రాక్టర్లు ఆయనకు పంపు కొడుతున్నారు. మరి పార్టీ అధ్యక్షుని కొడుకుకదామరి.....

ఎట్టకేలకు పార్లమెంటు, ఎసెంబ్లీ ఎలక్షన్లు ఒకేలా జరిగేలా ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

అంతే! ఎక్కడ చూసినా ఒకటే ఎన్నికల సందడి. ఏ సందు చూసినా రాజకీయాలే. పట్టణాల వారీగా, జిల్లాల, గ్రామాల వారీగా నాయకుల నుండి.... సామాన్య జనం దాకా ఒకటే ఎన్నికల సందడి. ఏ రోడ్డు చూసినా సభలు... సమావేశాలు... అసలే రాష్ట్ర దేశ ఎన్నికలు ఒకేసారి జరగడం మరీ హడావిడిగా వుంది.

❖ ❖ ❖




దక్షణాది రాష్ట్రంలో ఒక ముఖ్య రేవు పట్టణం. ఆయా నియోజక వర్గాల ఎమ్.ఎల్.ఏలు టిక్కట్ల కోసం హడావుడి పడుతున్నారు. అధిష్టానం వద్ద ముందుగానే మేయరు అన దగ్గ మనిషి అతి తేలిగ్గా ఎమ్.ఎల్.ఏ. టిక్కట్టు సంపాదించుకున్నాడు. త్వరలో మేయరు పదవి అయిపోతుంది కదా మరి! పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన తండ్రి దగ్గర టిక్కట్టు ఖరారు చేసికొని తన నగరానికొచ్చాడు.

గూండా అనుచరులూ ఒకటే హడావుడి. కాబోయే ముఖ్యమంత్రిగారూ జిందాబాద్ అని అనుచరులు రోడ్లంట బీభత్సం సృష్టిస్తున్నారు. మొదటి సభ ఎక్కడ పెట్టాలా అని హరి తన గూండాలతో సమాలోచన జరుపుతున్నాడు. పట్టణంకు దూరంలో చావుల మదుం దగ్గర సభ నిర్ణయించారు. అధికార పార్టీ మనిషి కదా అతనికి అడ్డు చెప్పేది ఎవరు.... ఎక్కడైనా పెట్టగలడు.

"ఒరేయ్ తంబిగా! జిల్లా మంత్రిని కూడా మొదటి సభకు పిలుస్తున్నాను. అక్కడ దగ్గర్లో పది పది హేను గుడిసెలున్నట్లు గుర్తు. వెంటనే గుడిసెలన్నీ పీకేసి మంచి స్టేజి ఏర్పాటు చెయ్యి. మన గ్యాంగుని తీసికెళ్ళు. గుడిసెలో లేబరు ఎవడైనా గొడవ పెడితే, గుడిసె కూల్చి కొత్త ఇళ్లకు పట్టాలిస్తాం అని అబద్దమాడండి. అవన్నీ నేల మట్టం చెయ్యండి. మీటింగయ్యాక ఎవరిదారి వాడిది.... మీకు తెల్సుగా" ఒక ప్రక్క సెల్‌ఫోనులో సిటీ రంభ గంగాయమ్మతో రాత్రి మినిస్టరు ప్రొగ్రాం మాట్లాడుకుంటూ, స్టేజి ఏర్పాటుకు రౌడీ గ్యాంగుకు పని పురమాయించాడు హరి. మరి వీటి మీటింగుకు అభం శుభం తెలీని అమాయక ప్రజల గుడిసెలడ్డుమరి.

❖ ❖ ❖

పట్టణానికి వెళ్ళే దారిలో చావుల మదుం దగ్గర చిన్న గ్రౌండు వెనకాల అదో చిన్న మురికి పేట. చుట్టూ పది పదిహేను గుడిసెలుంటాయి. గుడిసెలో ప్రజలకు ఎన్నికలెందుకు వస్తున్నాయో కూడ తెలీదు. రోజు కూలీ చేసికొని చాన్నాళ్లుగా అక్కడ

పాకలు వేసుకొని, బ్రతుకు బండి లాక్కుంటున్నారు. గమ్యంలేని బ్రతుకువారిది.

అయితే మాత్రం ఎవరినీ యాచించకుండా, ఎవరి మీద ఆధారపడకుండా, రెక్కల కష్టం మీద బ్రతుకుతున్న బక్క ప్రాణులు వారు.

చిన్న పిల్లలు, ముసలి పీనుగులు తప్ప ఆడా, మగా అంతా కలసి రోజల్లా ఎక్కడెక్కడో పట్టణంలో దూరంగా పనులు చేసికొని, అలసి సొలసి రాత్రి ఏ పది గంటలకో ఇల్లు చేరుకొని సొమ్మసిల్లి నిద్రపోతారు. బన్ను ముక్క, టీ గ్లాసు, గెంజి అన్నం వారికి అమృతం.

ఎవరికీ హాని చెయ్యని గుణం. ఎవరు ఎవరిని ఎదిరించినా బ్రతుకు నాశనమే.

ఎమ్.ఎల్.ఏ గూండా అనుచరులు పిల్లలు ముసలి వాళ్లను అదిలిస్తూ హడావుడిగా పాకలు ఖాళీ చేస్తున్నారు. వారు భయపడి దొరికిన సామాను పట్టుకొని పరుగులు తీస్తున్నారు భయంతో.... చివరి కమ్మల పాకవద్దకు గూండా అనుచరులు చేరారు.

❖❖❖

"పోలిగాడింకా రాలేడు. పనికెళ్ళాడు. యాడబోన్డో" మంచం మీద ఖళ్లు ఖళ్లు మని దగ్గుతూ కొడుకును తలచుకొంటూ ముసలి ప్రాణం మూలుగుతోంది.

"ఏయ్..... నిన్నే.... వినబడటంలా.... నీ పేరేందయ్యా" రెండు మూడు కంఠాలు గట్టిగా మాట్లాడుతున్నాయి.

"ఓలు బావ్....?" గురయ్య పైకి చూశాడు. బుర్ర మీసాల గూండాల కేసి.

"నువ్వు వెంటనే గుడిసె ఖాళీ చేసెయ్యాలి.... ఈ గుడిసెలుండవు.... వెంటనే సామాన్లు తీసుకుపో....."

"అదేటి బావ్ అలాగంతారు.... నా కట్టంతో పాకేసా....." ఓపిక లేకున్నా దిగ్గున లేచాడు.

తెలివిగా నర్సిగాడికి మరో గూండా అనుచరుడు కన్నుగీటాడు.


వాడు వెంటనే తేరుకుని "ఆ.... చెప్పడం మరి చా... రేపిక్కడకు మంత్రిగారొస్తారు. ఇక్కడ స్టేజి మీద మీకు పక్కా ఇళ్ల కోసం పెర్మనెంటు పట్టా ఇస్తారు."

"అమ్మామ్మా! ఎంతమాట.... పట్టాలిత్తానంటే ఎందుకెల్లు.... సిటంలో సామాను సర్దుకుపోతా.... మా వోడు పోలిగాడింకా రానేదు.... యాడబోన్డో.... అదే నా దుక్కం...."

"నీ పేరేటన్నావ్.....?"

"గురయ్య బావ్....."

"ఒరే నీ పేరు లిస్టులో వుంది. నువ్వు రేపు మీటింగుకి వస్తే మంత్రిగారి దగ్గరకు నిన్ను తీసికెళ్లి



## ఇ.వి.వి. రూటు

ఏదయినా సినిమా చూసి పడి పడి పొట్ట చెక్కలయ్యేలా నవ్వామంటే అది ఇ.వి.వి సినిమా అని అర్థం. చాలా బాగుంది సినిమా తర్వాత ఇ.వి.వి. ట్రెండ్ పూర్తిగా మారింది. కామెడీకే పెద్ద పీట వేయడం, ముఖ్యంగా సినీ గోయెర్స్‌ని ఆనందపరిచింది. ఈ కామెడీ ట్రెండ్ కొత్తది కాదు 'చెవిలో పువ్వు' ఎప్పుడో పెట్టాడు ఇ.వి.వి. గో వి హెడ్.

పట్టాలిప్పిస్తాం.... అందుకే మరో గంటలో వస్తాం.... గుడిసె ఖాళీ చెయ్యి" టకటకలాడించుకుపోయా యాడజనుజతల బూట్లు.

❖❖❖

ముసిలోడి ముఖం యింతయింది. క్రొత్త ఇల్లు గవర్నమెంటు కట్టించి ఇచ్చినట్లు గురయ్య కలగంటున్నాడప్పుడే.....

"పోలిగాడింకా రాలేదు. యాడని ఎతికేది....?" మూత లేని తెపాలాలో గంజి త్రాగి, ఒగురుస్తూ బట్టలు, చిప్పలు, సీసాలు, డొక్కులు కలిపి పెద్ద మూట కట్టాడు. ఓ మూల చెదలు పట్టిన పెళ్లాం ఫోటో కనిపించింది. ముసిలోడికళ్లు నీళ్లు తిరిగాయి.

"ఒసే రామి! మన్కి మంచి ఇల్లు కట్టి పట్టా ఇత్తారే. సచ్చేనో కాన్నున్నావో...? నన్నొగ్గేసి ఎల్లిపోయావు....." గురయ్య కన్నీరో.... లేక ఇల్లు వస్తుందనే సంతోషంతో ఆనంద బాష్పాలో....

ఒళ్లు తూలుతున్నా, కాళ్లీడ్చుకుంటున్నా, గోనె మూట భుజాన్నేసుకుని, ఎక్కడో దూరానున్న బసిరెడ్డి బడ్డీ కేసి నడిసాడు.

బసిరెడ్డి దగ్గర కొమ్ము సోడా తాగాడు. ఓపి పోయిన సత్తూ వొచ్చింది. కనబడ్డోళ్లందరికి చెప్తున్నాడు తనకి పట్టా యిస్తారని. అందరూ నవ్వుకుంటున్నారు. అమాయకుడు క్రొత్త ఇల్లు వస్తుందని నమ్మి, సంతోషంతో ఊరంతా చెడ తిరిగాడు. మోసం తెలీదా బక్క ప్రాణికి అలసిసొలసి సంతబయలు దగ్గర మట్టి చెట్టు క్రింద సొమ్మసిల్లి రాత్రంతా అక్కడే పడుకుండి పోయాడు.

❖❖❖

వెచ్చని ఎండ గురయ్య నెత్తిన పడి చురుక్కుమని, గబుక్కున లేచాడు. టైము పదకొండైంది.

"ఆ.... నేనేడున్న.... ఇపాటికంతా అయిపోద్దే..... నా పేరు సదివేసుంతారే.... అమ్మ నాయనో...." గురయ్య గట్టిగా అరిచాడు నడవడానికి శక్తి లేక పోయినా అంతదూరం నడిచి మీటింగు జరిగే చోటుకొచ్చాడు. అక్కడ తన పాక లేదు. ఎవరి పాకలూ లేవు. పెద్ద స్టేజి కట్టారు. చుట్టూ చాలా జనం ఈలలతో, చప్పట్లతో మంత్రిగారి మీటింగుకు తాళం వేస్తున్నారు.

మీటింగయిపోయింది. జనాలందరూ ఒక్కసారిగా లేచారు. గురయ్య గొంతు తడారిపోయింది. అందర్నడుగుతున్నాడు. నా పేరు సదివేన్రా అని, వాణ్ణి వింతగా జనం చూస్తున్నారు.

ఏదో అనుమానం వచ్చి గురయ్య అందరిని దాటుకునో మంత్రిగారి స్టేజి వద్దకు వచ్చి "బావ్! నా పేరు సదివేన్రా? నాకేది పట్టా. పేరు గురయ్య బావ్...." గురయ్య గట్టిగా అరుస్తున్నాడు.

మంత్రి ఏదో చెప్ప బోయేంతలో

"నువ్వెవడివోయ్! పిచ్చి ఎక్కిందా....? దిగు దిగు" అని గద్దిస్తూ బక్కోడి రెక్క పట్టుకుని స్టేజి మెట్ల మీద నుండి తోసేశాడు గూండా అనుచరులలో ఒకడు.

వీడెవడో బిచ్చగాడండి... పిచ్చేక్కి వుంటుంది" మంత్రిగారితో ఏదో చెప్తున్నాడు.

ఇవేవి గురయ్యకు సరిగా విన్పించలేదు. జనం ఒక్కసారిగా లేచారు. పార్టీ జండాలు పట్టుకొని అరుస్తున్నారు అనుచరులంతా. జనం ఒకరికొకరు తోసుకుంటూ చిన్న పెద్దా, ఆడ మగా తేడా లేకుండా పోసాగారు. ఒక్క త్రోపుతో గురయ్యను నొక్కేసారు ఆ నొక్కుడుకి నలిగి కిందపడ్డాడు.

అంతే!

ఒక్కసారిగా పదుల, వందల కాళ్లు ముసిలోడి బక్క శరీరం మీద పోసాగాయి. అంతే! గురయ్య ప్రాణం గాల్లో కలిసిపోయింది.

❖❖❖

మేస్త్రి పని చూసికొని మర్నాడు పేటకొచ్చిన పోలిగాడికి పాక కన్పించలేదు. ఇంకా ఏ పాకలూ లేవు. చెల్లా చెదరుగా ఒక ప్రక్క కొరిగినస్టేజి, చిప్పలు, సీసాలు... మరో ప్రక్క తండ్రి గురయ్య శవం..... పోలిగాడు పొలికేక పెట్టి తండ్రి శవం మీద పడి ఏడుస్తున్నాడు.

ఎలక్షన్లొచ్చి గురయ్య గుడిసెను, గుండెను కూల్చాయి.

*